జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం | 1 | జనవరి | 2025 ◆ పేజీలు : 6

## హ్యాపీ న్యూఇయర్ "2025"

ఊరంతా సంబరాలే

అంతటా శుభాకాంక్షల కోలాహలం

రోడ్లపై యువత హల్చల్

పోలీసుల ఆంక్షలతో కొద్దిగా తగ్గిన జోష్




2లో...



### అక్రమ ఇసుక రవాణాను
# ఉపేక్షించేది లేదు...

మండలంలో ఇసుక రీచ్ ఏర్పాటు

సామాన్యుడికి ఇసుక అందేలా చేయాలి

సమన్వయంతో అధికారులు పనిచేయండి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

*మల్లాపూర్, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి*

ఇసుక రీచ్ ఏర్పాటు చేసి సామాన్యుడికి సైతం ఇసుకను అందుబాటులోకి తీసుకువచ్చామని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామ శివారులో ఉన్నవాగు పరివాహక ప్రాంతాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు సైతం ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని వాగు పరివాహ ప్రాంతాలలో ఇసుక రీచ్ ఏర్పాటు చేసి ఇస్కాసురుల ఆగడానికి అడ్డుకట్ట వేయాలని పేర్కొన్నారు. పాలసీ ప్రకారమే ఇసుక రవాణా జరగాలని అక్రమ ఇసుక రవాణా జరగకుండా పకడ్బందీగా చెక్పోస్టులు ఏర్పాటు చేసి భద్రత ఏర్పాటు చేయాలని మైనింగ్ అధికారులను ఆదేశించారు. ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ల ద్వారా

మిగతా 2లో...



### ఆన్ లైన్ ట్రేడింగ్ యాప్ లో
# ఘరానా మోసం

ఒకే రోజు లక్ష కాజేసిన సైబర్ నేరగాళ్లు

అమ్మ, నాన్న..సారీ.. నేను వెళ్లిపోతున్నా..

కన్నీళ్లు పెట్టిస్తున్న విద్యార్థి సూసైడ్ నోట్

చివరికి ఆత్మహత్య చేసుకున్న రిషి వర్ధన్



2లో...

### నియోజకవర్గ ప్రజలకు
# నూతన సంవత్సర శుభాకాంక్షలు

కొత్త సంవత్సరంలో అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలి

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

*జమ్మికుంట, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి:*

హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు. 2024లో మీరు చూపిన ప్రేమ, ఆదరణ, నమ్మకం నాకు నిరంతరం మద్దతుగా నిలిచింది. ఇది నాకు కొత్త బాధ్యతలు, ఆశయాలు, కృషి చేయాలనే సంకల్పాన్ని ఇచ్చింది. 2025 కొత్త విజయాలు, ఆరోగ్యం, ఆనందంతో మీ కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం భవిష్యత్ లో చేపట్టే ముఖ్యమైన పనులు వీణవంక, జమ్మికుంట మండలాల్లో రైతుల కోసం కల్వల ప్రాజెక్టు నిర్మాణం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. జమ్మికుంట నాయిని చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసి,

మిగతా 2లో...



# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

– త్వరితగతిన సర్వే పూర్తి చేయండి

– జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

*మల్లాపూర్, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి*



ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను మంగళవారం మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో పలు వార్డు లో ఇల్లులేని నిరుపేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ మేరకు కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబంలను గుర్తించి మంజూరు చేస్తాను పేర్కొన్నారు. రెగుంట గ్రామంలో సిబ్బంది చేసిన సర్వే సరళిని పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులు యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించి. కలెక్టరు దగ్గర ఉండి వివరాలను నమోదు చేపించి, త్వరితగతిన సర్వేని పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట, ఆర్డీవో శ్రీనివాస్, తహసిల్దార్ వీర్ సింగ్, ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి, ఎంపీఓ జగదీష్, ఆర్ ఐ సురేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి... )

జమ్మికుంట గ్రౌండ్ లో స్టేడియం నిర్మాణం చేస్తానని తెలిపారు.ఇల్లంద కుంట మండలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని టెంపుల్ సిటీగా మారుస్తూ, సామూహిక ప్రభుత్వ భవనాల నిర్మాణం (ఎమ్మార్వో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్) చేపడతానని అన్నారు. కమలాపూర్ మండలంలో బస్టాప్ పూర్తి చేసి, కమలాపూర్ చెరువును మినీ ట్యాంక్ బండ్గా అభివృద్ధి చేయడం. హుజురాబాద్ లో స్టేడియం నిర్మాణం వేగవంతం చేసి, హుజురాబాద్ చెరువును మినీ ట్యాంక్ బండ్గా మారుస్తానని తెలిపారు.హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, మన తెలంగాణ రాష్ట్రంలో మా హుజురాబాద్ నియోజకవర్గం ప్రతిష్ఠాత్మకంగా ముందుండాలని కోరుకుంటూ మీ ఆశీస్సులు, ప్రోత్సాహం ఎప్పటికీ నాకు మార్గదర్శకం కావాలని కౌశిక్ రెడ్డి కోరారు.

## అక్రమ ఇసుక రవాణాను ఉపేక్షించేది లేదు...





(మొదటి పేజీ తరువాయి... )

మాత్రమే ఇసుక రవాణా చేయాలని తెలిపారు. అలాగే రెవెన్యూ సిబ్బంది అక్రమ ఇసుక రవాణా జరగకుండా ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, అధికారులు సమన్వయం చేసుకుంటూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వాహనాలు పట్టుకొని సిజ్ చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా మైనింగ్ అధికారి జై సింగ్, తహసిల్దార్ వీర్ సింగ్, ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి, ఆర్ ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ న్యూఇయర్ "2025"

*కరీంనగర్ క్రైం, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి*



గత జ్ఞాపకాలను నెమరు వేస్తూ.. కొత్త ఆశలకు ఊపిరి పోస్తూ.., అభ్యదయం ఆకాంక్షిస్తూ..జనంలో కొత్త ఉత్సాహాన్ని మదిలో నింపింది నూతన సంవత్సరం ప్రకృతిలో అందాన్ని.. సున్నితమైన భావాన్ని..అందమైన మనస్సుని రాబోయే కొత్త సంవత్సరంలోనే కాకుండా జీవితాంతం ఆస్వాదిస్తూ ఉండాలని కోరుకుంటూ అదే నవ శకం,అదే నవ వసంతం, గెలుపునందించే సంవత్సరం కావాలని 2025 నూతన సంవత్సరం స్వాగతం పలుకుతూ చిన్న,పెద్ద,పిల్ల, పాప అని తేడా లేకుండా యువత కేరింతలు కొడుతూ యువత ఆనందంలో మునిగిపోయారు.నూతన సంవత్సరం అని తలుచుకో గానే ఒక ఉద్వేగం అంతులేని ఉత్సాహం రాత్రి 12 గంటలు ఎప్పుడెప్పుడు అవుతుందా అని ఎదురు చూసే క్షణం యువత సంబరాలకు ఏర్పాట్లు చేసు కుని మిడ్ నైట్ ఆనందం కోసం ఎదురు చూశారు. ఎట్టకేలకు ఆ సమయం రానే వచ్చింది. వీధుల్లో గుంపులుగా చేరిన యువకులు రాత్రి సరిగ్గా 12 గంటలు కాగానే హ్యాపీ న్యూయర్ అంటూ అరుస్తూ ఒకరినొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ హత్తుకుంటూ అక్కడికక్కడే కేకులు కట్ చేస్తూ ఒకరినొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.కేరింతలతో బైకులపై విన్యాసాలు చేస్తూ వీధుల్లో కలియతిరి గారు పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ బందోబస్తు,ఆంక్షలు ఎక్కువగా ఉండడంతో యువత జోష్ ఈసారి కొద్దిమేర తగ్గినట్లు కనిపించింది.జిల్లా అంతటా మంగళవారం అర్ధరాత్రి నూతన సంవత్సరం సంబరాలు అంబరాన్ని అంటాయి. కొందరు కేకులు కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. బంధు మిత్రులకు అర్ధరాత్రి ఫోన్లలో శుభాకాంక్షలు తెలిపారు.

# ఆన్ లైన్ ట్రేడింగ్ యాప్ లో ఘరానా మోసం

*జమ్మికుంట, డిసెంబర్31, ప్రజాజ్యోతి*



ఆన్ లైన్ ట్రేడింగ్ యాప్ లో పెట్టుబడులు పెట్టి మోసపోయి చివరికి సూసైట్ నోట్ వ్రాసి విద్యార్థి ఆత్మహత్య చేసుకొని తల్లిదండ్రులకు తీరని లోటు మిగిల్చిన ఘటన వీణవంక మండలంలో చోటుచేసుకుంది..తల్లిదండ్రులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన గుమ్మడి సృజన్ – ఉమా దంపతుల పెద్ద కుమారుడు రిషి వర్ధన్ డిప్లొమా పూర్తి చేశాడు. పై చదువులోకోసం ప్రిపేర్ అవుతున్నాడు.చదువులో మంచి ప్రతిభను చాటుతున్నాడు.బంగారు భవిష్యత్ ఉన్న యువకుడు సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయి తనువు చాలించాడు. తల్లిదండ్రులకు తెలిస్తే.. ఏమంటారనే భయంతో అమ్మ, నాన్న..సారీ.. నేను వెళ్లిపోతున్నా..అని విద్యార్థి సూసైడ్ నోట్ రాసి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఎదిగిన కొడుకు.. కళ్ల ముందే చనిపోవడంతో పేరెంట్స్ తట్టుకోవడం లేదు. కన్నీరు, మున్నీరుగా విలపిస్తున్నారు. ఇటీవల ఈ విద్యార్థికి టెలిగ్రామ్ లోవచ్చినమెసేజ్ నుఓపెన్ చేశాడు. మా కంపెనీలో పెట్టుబడి పెడితే లాభాలు డబుల్ వస్తాయని ఆశ చూపారు. మొదట 5000 లు పెట్టగా లాభాలు చూపి మళ్ళీ పెట్టుబడి పెడితే ఇంకా లాభాలు వస్తాయని చూపించి చివరకు 90వేల నుండి 1లక్ష వరకు పెట్టుబడి పెట్టాగానే తరువాత 1,50,000 ప్రాఫిట్ చూపించారు. మరిన్ని డబ్బులు పెడితే.. మరిన్ని డబ్బులు వస్తాయని మాయ మాటలు చెప్పారు. ఇది నమ్మి మరింత పెట్టుబడి పెట్టాడు. మోసగాళ్లు రూ.2.50 వేలు కడితే మీ డబ్బులు రిఫండ్ చేసుకోవచ్చని చెప్పారు.అయితే కొద్దీ నిమిషాల్లో అకౌంట్లో అప్పటికే డబ్బులు పూర్తిగా అయిపోయాయి.ప్రాఫిట్ డబ్బులు విత్ డ్రా చేసుకోవడానికి ఆప్షన్ ఇవ్వలేదు చాలాసార్లు ప్రయత్నం చేశాడు. ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో మోసపోయానని గుర్తించాడు. ట్రాన్స్ఫర్ చేసిన డబ్బులు మొత్తం లాగేసుకున్నారు. అయన అకౌంట్ నిల్ గా మారిపోయింది. గమనించిన రిషివర్ధన్ తల్లిదండ్రులకు ఏం సమాధానం చెప్పాలో అర్థం కాక మానసికంగా ఇబ్బంది పడ్డారు. డబ్బుల పోయిన విషయం గురించి బాగా ఆలోచించాడు. అయితే ఆత్మహత్యకు ముందు.. ఓ సుసైడ్ నోట్ రాశాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్కూల్ నుండి వచ్చిన తమ్ముడు కిటికీలో నుండి చూడడంతో అన్న ఉరివేసుకున్నాడని కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి తలుపులు పగలగొట్టి హాస్పటల్ కు తరలించే లోపే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. కన్నా కొడుకు విగత జీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అమ్మ నాన్న నేను మోసపోయాను నా చావుకు ఎవరు కారణం కాదని సూసైడ్ నోట్లో రాసి చనిపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు రోదనలు మిన్నంటాయి. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని వీణవంక ఎస్సై తోట తిరుపతి కేసు దర్యాప్తు చేపట్టారు ఈ సందర్భంగా తోట ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు ఇలాంటి మెసేజ్ లను నమ్మొద్దని ఎలాంటి లింకులను ఓపెన్ చేయద్దని, చేసినట్లయితే బ్యాంక్ లో బ్యాలెన్స్ లూటీ అవుతుందని సూచిస్తున్నారు..

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

### పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్ష

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

*జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి:*





విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఎస్.ఐ లు సలీం, అబ్దుల్ రషీద్ గార్లను ని శాలువా,పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన ఎస్పీ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్పూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అనంతరం పదవి విరమణ పొందిన అధికారులను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సిసిఎస్ ఎస్.ఐ రవీందర్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అత్యవసర చికిత్సకు ఎల్.ఓ.సి మంజూరు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు

**కోనరావు పేట డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి ):**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన వంగపల్లి శ్రీనివాస్వ్యవసాయ కూలి పనులు చేస్తూ ఉండగా ఒడ్డు మీది నుండి జారి పడగా మెడ కింది బాగానా నాలుగు ఎముకలు విరిగాయి.అతనికి జరిగిన ప్రమాదాన్ని స్థానిక శాసనసభ్యులు &ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి కుటుంబ సభ్యులు తీసుకువెళ్లగా శ్రీనివాస్ కు అవసరం అత్యవసర చికిత్స నిమిత్తం 2,50,000 రెండు లక్షల ఇరువైఐదు వేలు మంజూరు చేసినారు. ఇట్టి ఎల్ఓసి ని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంగళవారం కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా బాధితునికి అందజేశారు. మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా మాట్లాడుతూ గడచిన పన్నెండు నెలలలో వేములవాడ నియోజకవర్గంలో దాదాపు రెండు కోట్ల పై చిలుకు ఎల్ ఓ సి లు మంజూరు చేపించిన ఘనత కేవలం ఆది శ్రీనివాస్ కే దక్కిందని, ఇంత పెద్ద మొత్తంలో ఎల్ఓసి లను మంజూరు చేయించి ప్రజా ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నందుకు మండల శాఖ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం వేములవాడ నియోజకవర్గంలో ఒక్క ఎల్ ఓ సి ఇప్పించలేనీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని ఏద్దేవా చేశారు.బిఆర్ఎస్ నాయకులు మాట్లాడే ముందు వారు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కర్రోళ్ల భాస్కర్,బొమ్మేన భాస్కర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ నాయిని ప్రభాకర్ రెడ్డి,అప్పల నాగభూషణం, వెంగళ వెంకటేశం, బొర్రా రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల స్వామి, యూత్ నాయకులు రవీందర్, కొమ్ము చంద్రయ్య, కొమ్ము మల్లయ్య ,ముధం వెంకటేశం, సుర ప్రశాంత్ , ధర్ర రవి,కొమ్ము నర్సయ్య, మండల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ సౌత్ జోన్ బిజెపి పోలింగ్ బూత్ కమిటీ ఎన్నిక

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి**



భారతీయ జనతా పార్టీ సంఘటన పర్వ్,2024లో భాగంగా కరీంనగర్ సౌత్ జోన్ పరిధిలోని 11, 12, 32 డివిజన్లకు చెందిన పోలింగ్ బూత్ లకు ఎన్నికల సమావేశాన్ని నిర్వహించి, నూతన కమిటీలకు అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 32 డివిజన్ లోని 285 పోలింగ్ బూత్ అధ్యక్షునిగా సౌడోజ్ అభిలాష్,286 కి మాషం వెంకటేశం,287 కి జెట్టి సంతోష్,322 కి అల్లి ప్రశాంత్ , 323 కి నాంపల్లి వెంకటేష్, 324 శ్రీనివాస్, లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 11వ,12వ డివిజన్ లోని ఆరు బూత్ కమిటీలకు ఏకగ్రీవంగా అధ్యక్షులను ఎన్నుకున్నారు.291 పోలింగ్ బూత్ అధ్యక్షునిగా కోమటిపల్లి అరుణ్,292 కి గంకిడి శ్రీకాంత్ రెడ్డి,293 కి బొడ్ల శ్రవణ్ కుమార్,294 కి పిట్టల సుమంత్,295. కి నాంపల్లి రమేష్,296 కి వంగ సంపత్ పటేల్లు ఏకగ్రీవ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. సౌత్ జోన్ కన్వీనర్ నాంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల సమావేశంలో ఎన్నికల అధికారి సింగిరెడ్డి కృష్ణారెడ్డి , కళ్లెం వాసుదేవ రెడ్డి, టౌన్ టూ కోఆర్డినేటర్ గుంజేటి శివకుమార్ కన్వీనర్ అడిచెర్ల రాజు , రాష్ట్ర యువమోర్చా అధికార ప్రతినిధి బండారి గాయత్రి , రామకృష్ణారెడ్డి, నాగేవల్లి భాస్కర్, బైరి శ్రీనివాస్ , కాల్వ పూర్ణచందర్ రెడ్డి , గున్నాల కన్నాంబ , నల్లాల ఓదెలు, చిలక నరసప్ప, పురం హరి, తిప్పారపు శ్రీనివాస్ , విజయ్, దేవసాని వేణు, దాడి శంకర్, ఓంకారం రఘు, బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల రథయాత్ర ను విజయవంతం చేయండి

### – మాదిగ కళామండలి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి రామంచ భరత్

**హుజురాబాద్, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి :**



జనవరి 3న ప్రారంభం అయ్యే మాదిగల రథయాత్ర ను మాదిగ మేధావులు కళాకారులు, మాదిగ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాదిగ కళామండలి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి రామంచ భరత్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బి ఎస్ ఆర్ గార్డెన్ లో లక్ష డబ్బులు వేయి గొంతుల సన్నాహక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫిబ్రవరి 3న హైదరాబాదులో నిర్వహించే లక్ష డప్పులు, వెయ్యి గొంతులు కార్యక్రమం విజయవంతం కోసం జనవరి 3న ఇల్లంతకుంట మండలం కనగర్తి గ్రామం నుండి నిర్వహించే మాదిగల రథ యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకొని పోరాడుతున్న మంద కృష్ణ మాదిగకు మాదిగలంతా అండగా నిలవాలని ఆయన కోరారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు చేపట్టిన కవాతుకు మాదిగలంతా మద్దతు నిలవాలని అన్నారు. ఎస్సీలలో ఉన్న 59 కులాల్లో కేవలం ఒక కులం మాత్రమే వ్యతిరేకంగా ఉందని అన్నారు. అన్ని ఉద్యమాలు, రాజకీయ పార్టీల గెలుపు ఓటమిలో మాదిగ కళాకారుల పాత్ర ఉందని ఆయన పేర్కొన్నారు. మొట్టమొదటిసారిగా మాదిగల హక్కుల సాధన కోసం డప్పులు కొట్టబోతున్నామని ఆయన అన్నారు. జనవరి 3 నుండి ఫిబ్రవరి 3 వరకు 1000 గొంతుకల లక్ష డప్పుల కళానాయకుల కవాతు కార్యక్రమాన్ని మందకృష్ణ మాదిగ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రారంభించానున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి,రుద్రారపు రామచంద్రం,బెజ్జంకి అనిల్,తునికి వసంత్,మారపల్లి శ్రీనివాస్, రేణిగుంట సాగర్, తుంగ ఆంజనేయులు, దండు అంజయ్య, ఇమ్మడి శ్రీధర్, ఎర్ర ఆదిత్య, అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటిన ఐపిఎస్ విద్యార్థులు




**సుల్తానాబాద్,డిసెంబర్ 31 ( ప్రజాజ్యోతి ):**

స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ పాల్ పోటీలలో ముగ్గురు రజక పథకం సాధించి వారి సత్తా చాటారు.డిసెంబర్ 24,25,26 తేదీలలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో జరిగిన 9వ సాఫ్ట్ బేస్ బాల్ సబ్ జూనియర్స్, యూత్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎస్ నిఖిల్, శ్రీయాన్ వర్షిత్, సిహెచ్ వర్షిత్ రజత పతకం సాధించి వారి సత్తా చాటారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో పథకాలు సాధించడం చాలా అభినందనీయమని అన్నారు. క్రీడలలో రాణించడం వలన చదువు పై దృష్టి,క్రమశిక్షణ వెలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ ,సతీష్ తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హాకీ టోర్నమెంట్ కు ఎంపిక



**చొప్పదండి, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి ):**

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ లో జరిగే జాతీయస్థాయి హాకీ ఛాంపియన్షిప్ పోటీలకు రుక్మాపూర్ సైనిక్ విద్యార్థి పి. దుర్గరాజు ఎంపికయ్యాడు. జనవరి 2 నుండి 7వ తేదీ వరకు ఎస్ జి ఎఫ్ అండర్–14 సంవత్సరాల హాకీ నేషనల్ టోర్నమెంట్ జరుగుతుంది. ఎంపికైన విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ కల్నల్ కేసిరావు, ప్రిన్సిపాల్ జి కాళహస్తి, ఎస్ వి పి శ్రీనివాస్, జెవిపి ప్రమోద్ రాజు, పిడి ఇనాక్ బాలసుందర్రావు, పి ఈ టి విక్రమ్ తదితరులు అభినందించారు.

## రైతు వేదికలో రైతునేస్తం



**చొప్పదండి ,డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి ):**

చొప్పదండి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. పుట్టగొడుగుల సాగు విధానం, లాభాల పైన రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామారావు జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి :**

ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఇంగిలే రామారావు జన్మదిన వేడుకలు హైదరాబాద్ లో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ నివాసం లో ఘనంగా జరిగాయి. రామారావు మాట్లాడుతూ, తన పుట్టినరోజును పురస్కరించుకొని నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ ఆశీస్సులు తీసుకొని ఆయన సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు... అనంతరం రామారావు ని ప్రణవ్ ఆశీర్వదించి, భవిష్యత్తులో ఉన్న పదవులు పొంది పార్టీ అభివృద్ధికి పని చేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొడిషాల పరమేశ్వర్ ,గోలి కిరణ్,ఎడ్ల కిషన్ రెడ్డి మూడెత్తుల మలేష్,ఎండీ లాల్ ,ఎండీ సలీం హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంపల్లి లో గుట్టలు పట్టాలు చేసిన గత తహసీల్దార్

## పై అధికారులు సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చెయ్యాలి

## రైతు నాయకుడు తీర్థలా కొమురేల్లి డిమాండ్



**ముత్తారం డిసెంబర్,31 (ప్రజాజ్యోతి)**

మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ శివారులోని ఎర్రమట్టి గుట్టలను పరుపు బండలను గతంలో ముత్తారం తాసిల్దార్ గా పని చేసిన ఒక అధికారి నీ డబ్బులు దండుకొని గుట్టలకు పట్టాలిచ్చిందని ఆయన పేర్కొన్నారు, నా భూమి పట్టా చేయుటకు లంచంగా 50.000/- రూపాయలు తీస్కొని నాకు పట్టా చేయకుండా నా భూమిని అక్రమంగా కర్రే శాంతమ్మ వద్ద 1 లక్ష రూపాయలు లంచంగా తీస్కొని నా భూమి పట్టా చేసిన ముత్తారం మండల మాజీ తహసీల్దార్ ను సస్పెండ్ చేసి శాఖపరమైన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు చేపడుతూ వీలైతే శాశ్వతంగా విధుల నుండి తొలిగించాలని తీర్థలా కొమురెల్లి పేర్కొన్నారు.

# ముదిరాజు కులస్తులు మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కి వినతి పత్రం అందజేత



**ముత్తారం డిసెంబర్,31 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని ముదిరాజ్ కులస్తులకు సంబంధించిన ఇంటి స్థలాల పట్టాల కోసం మంగళవారం రోజు మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాద్ క్యాంప్ ఆఫీస్ లో కలిసి ఇళ్లకు సంబంధించిన పట్టాల విషయం గురించి తెలుపగా మంత్రి శ్రీధర్ బాబు స్పందించి పెద్దపల్లి కలెక్టరు తో మాట్లాడి వారందరికీ కూడా పట్టాలు మంజూరు చేయవలసిందిగా ఆదేశాలు చేసినట్లు వారు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి నాగినేని జగన్మోహనరావు, మాజీ సర్పంచ్ తాటిపాముల వకులరాణి-శంకర్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బొల్నేని బుచ్చంరావు,ముదిరాజ్ సోసైటీ సెకరేటరీ కుక్కల చందు, మాజీ ముదిరాజు సంఘ పెద్దమనిషి పెయ్యాల శంకర్, పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధి కి రాజీలేని పోరాటాలు చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ

**జగిత్యాల రూరల్, డిసెంబర్ 31,ప్రజా జ్యోతి:**

విద్యార్థి పోరాటాల దిక్సుచి ఎస్ ఎఫ్ ఐ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ సందర్భం గా స్వీట్స్ పంపిణీ. పట్టణ నాయకులు శ్రీనాద్ మాట్లాడుతూ నిరంతరం విద్య రంగా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తున్న సంఘం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 1970 కేరళ రాష్ట్రం త్రివేండ్రం నగరంలో అధ్యయనం పోరాటం నినాదంతో నేటికీ 55 సంవత్సరాలు దేశంలో అందరికీ విద్య అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలి మరియు శాస్త్రీయ విద్యా విధానం అందించాలని పోరాటాలు చేస్తున్నారు అదేవిధంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఈ దేశంలో పనిచేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ విద్య రంగ సమస్యలపై పోరాటాలు చేయడంలో ఒక దిక్సూచిగా ఎస్ఎఫ్ఐ ఉన్నది అదే విధంగా ప్రభుత్వాలు విద్యను పూర్తిగా కార్పొరేటికరణ, ప్రైవేటీకరణ, మతోన్మాదన్నీ వెతిరేఖంగా ఉద్యమాలు చేస్తున్నారు, శాస్త్రీయ విద్య విధానం అందించాలి,బడుగు బలహీన వర్గాలు విద్యార్థులకు కామన్ విద్య విధానము అందించాలని ప్రభుత్వాలపై పోరాటాలు చేయడం జరుగుతుంది,రానున్న రోజుల్లో ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణ కోసం మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉద్యమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చందు, శివ, వరుణ్, అనిల్ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు



# పటిష్టమైన ప్రణాళికతో మెరుగైన విద్యను అందించడమే న్యూ మిలీనియం లక్ష్యం

## విద్యార్థులకు మోటివేషనల్ క్లాసులు

## కరస్పాండెంట్ చైర్మన్ మున్సిపట్ల తిరుపతిరెడ్డి

**జమ్మికుంట,డిసెంబర్31, ప్రజాజ్యోతి:**





విద్యార్థులకు పటిష్టమైన ప్రణాళికతో మెరుగైన విద్య బోధన అందిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకి ప్రతి ఏటా కృషి చేస్తున్నామని న్యూ మిలీనియం పాఠశాలల కరస్పాండెంట్ చైర్మన్ మున్సిపట్ల తిరుపతిరెడ్డి అన్నారు.. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని మిలీనియం పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేటర్ అడిగ శ్రీనివాస్ చే మోటివేషన్ తరగతులు నిర్వహించారు.. ఇందులో భాగంగా విద్యార్థులు ఎలా చదవాలి, చదివిన వాటిని ఎలా గుర్తుంచుకోవాలి, ఎగ్జామ్స్ కు ఎలా ప్రిపేర్ కావాలి వాటికి ఎలాంటి ప్రణాళికలు చేసుకోవాలి అనే వాటిని తెలియజేశారు. ప్రతి విద్యార్థి ఏకాగ్రత , పట్టుదల, ఆత్మ స్థైయంతో చదవాలని చెప్పారు. అంతే కాకుండా తల్లిదండ్రుల పట్ల,గురువుల పట్ల మరియు సమాజంలో మంచి ఉన్నత విలువలు కలిగి ఉండాలని తెలియజేశారు. ప్రస్తుతం యువత మొబైల్స్ ఎక్కువగా వాడడం వలన కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ సంబంధించిన విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మునిపట్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతోపాటు విద్యార్థులకు ప్రతి సంవత్సరం మోటివేషన్ తరగతులు నిర్వహిస్తాము. దీనివలన విద్యార్థులలో చదువుల పట్ల ఉండే భయాలు, అపోహలు తొలగిపోతాయి అంతేకాకుండా విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి చదువుకుంటారని తెలిపారు. రానున్న విద్యా సంవత్సరం నుండి మరిన్ని మెరుగైన వసతులను కల్పిస్తూ విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు...ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మునిపట్ల తిరుపతి రెడ్డి, సైకాలజిస్ట్ అండ్ మోటివేటర్ అడిగ శ్రీనివాస్, హై స్కూల్ ప్రిన్సిపాల్ విశ్వనాథరెడ్డి, ప్లే స్కూల్ ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి, ఇన్చార్జ్ తిరుపతి, కోమల్ రెడ్డి, రమేష్,రాజు ,మానస, కొండల్ రావు, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# రైతుల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

## లోయర్ మానేర్ డ్యాం నీటి విడుదల

## సంతోషం వ్యక్తం చేసిన వొడితల ప్రణవ్

## నియోజక వర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్

**జమ్మికుంట, డిసెంబర్31,ప్రజాజ్యోతి:**





యాసంగి సీజన్ సంబంధించి రైతులకు కాకతీయ కెనాల్ ద్వారా మంగళవారం నుండి విడుదల చేశామని దీన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.దీనికి సంబంధించి లోయర్ మానేరు జలాశయం నుండి కాకతీయ కెనాల్ ద్వారా ఆయకట్టు సాగుకు నీటి విడుదలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం రెగ్యులేటర్ గేటు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.గతంలో చెప్పినట్టుగా రైతులను ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని తెలిపారు.సన్నాలకు బోనస్ తో రైతుల్లో సంతోషం నింపామని సంక్రాంతి నుండి రైతు భరోసా నిధులు విడుదలకు సన్నహకలు పూర్తి చేశామని తెలిపారు.ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో విరసిల్లాలని,నాపై ఉంచిన నమ్మకాన్ని మరింత బాధ్యతయుతంగా ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు.

# మానస హై స్కూల్ లో అకట్టుకున్న ఆధ్యాత్మిక "శ్లోక స్తుతి" కార్యక్రమం





**జగిత్యాల రూరల్, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి:**

జిల్లా కేంద్రంలోని మానస ఉన్నత పాఠశాలలో ఇప్పటివరకు ఎక్కడ నిర్వహించనటువంటి నూతన కార్యక్రమం "శ్లోకస్తుతి" కార్యక్రమాన్ని విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు., మానస పాఠశాలలో డిసెంబర్ 31 తేదీన జరుపుకునే విదేశీ పాశ్చాత్య సంస్కృతి వేడుకలకు భిన్నంగా మన భారతీయ ఆచారాలను సంస్కృతి సంప్రదాయాలను వెలుగులోకి తీసుకొచ్చేల పిల్లలందరినీ ఆధ్యాత్మిక బాటలో నడపడానికి పాఠశాల యాజమాన్యం వినూత్నంగా "శ్లోక స్తుతి" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2025 సంవత్సరానికి ఆహ్వానం పలికారు., ఈ కార్యక్రమంలో 3 నుండి 5వ తరగతి విద్యార్థులందరూ గణపతి, లక్ష్మీ, వెంకటేశ్వర స్వామి, శివుడు పార్వతి ,దుర్గామాత, గాయత్రి , అయ్యప్ప హనుమాన్,రాముడు,తులసి,దీపజ్యోతి,సరస్వతి,విష్ణుమూర్తి ,సత్యానారాయణ స్వామి,దక్షిణామూర్తి మొదలగు దేవత శ్లోకాలను నిర్విరామంగా పటించడం చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నదని పాఠశాల ప్రిన్సిపల్ రజితరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు హరిచరన్ రావు మౌనిక రావులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# నియోజకవర్గ అభివృద్ధికి 'కల్వకుంట్ల' సేవలు అభినందనీయం



### కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా

**మెట్ పల్లి, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి:**

కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు అందిస్తున్న సేవలు అభినందనీయమని, సేవలు ఇదేవిధంగా కొనసాగాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా అన్నారు. మంగళవారం టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు జన్మదినం సందర్భంగా ఆయనను కలిసిన కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు చిత్రంతో ప్రత్యేకంగా రూపొందించిన పాటో ఫ్రేంను ఏఎంసి చైర్మన్ కూన గోవర్ధన్ తో కలిసి అందించారు. ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రా ష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సహకారంతో కోరుట్ల నియోజకవర్గాన్నిఅన్నిరంగాల్లోఅభివృద్ధి చేయడానికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్లసుజీత్‌రావునిరంతరంకృషి చేస్తున్నారని తెలిపారు. ప్రధానంగా అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి తన వంతు సహకారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా కోరుట్ల నియోజకవర్గంలో అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, ఎల్ఓసీ చెక్కులు అందించడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని గ్రామాలు, వార్డులు, పట్టణాలు ఇలా అన్ని ప్రాంతాల్లో అవసరమైన అభివృద్ధిపనులను చేపట్టడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నారని అన్నారు. నియోజవర్గంలో అపరిష్కృత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళుతుండడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు అన్ని రకాల సహకారం అందిస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలనుండి ఆయనకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి తాము సైతం భాగస్వాములు అవుతుండడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ దేవుని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి ఫిషర్ మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అందే మారుతి బాపూజీ. సోషల్ మీడియా జిల్లా కోన రాకేష్ నాయకులు వెంకటగిరి. మొగిలి రాజేందర్ శీను అన్వర్ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను శాలువతో సత్కరించి మల్లన్నపేట జాతర కమిటీ సభ్యులు

**జగిత్యాల క్రైమ్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి:**



జగిత్యాల జిల్లా లోని గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల మల్లనపేట గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి (మల్లన్న పేట జాతర) సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పరంగా కావాల్సిన భద్రతా పరమైన ఏర్పాట్లను చేసి ప్రశాంతంగా జాతర జరుగుటకు సహకరించినందుకు మల్లన్న పేట జాతర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో మర్యాద పూర్వకముగా కలిసి శాలువతో సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... డిసెంబర్ 6 తేదీ నుండి డిసెంబర్ 29వ తేదీ వరకు జరిగిన జాతర సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే దర్శనం చేసుకోవడం జరిగిందని, ఈ యొక్క జాతర ప్రశాంత వాతావరణంలో జరుగుటకు సహకరించిన ప్రజలకు పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.జాతరకు సంబంధించి ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పి రఘు చందర్, ధర్మపురి సి.ఐ రామ్ నరసింహా రెడ్డి , ఎస్.ఐ సతీష్ ఆద్వర్యంలో జిల్లాలో ఉన్న ఇతర పోలీస్అధికారులు,ఎస్.ఐలు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే జాతరను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషిచేసిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఇదే విధంగా రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ ప్రశాంత వాతావరణంలో పండగల ను నిర్వహించడానికి పోలీస్ శాఖ తరపున కావాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని తెలియజేశారు.యొక్క కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, ధర్మపురి సి.ఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్.ఐ లు సతీష్, ఉమ సాగర్, శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్, ఆలయ ఈవో విక్రమ్, ట్రస్ట్ సభ్యులు శాంతయ్య, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వాహనం నడిపితే ఉపేక్షించేది లేదు

### – కార్గిల్ చౌరస్తా దగ్గర డ్రంకన్ డ్రైవ్ టెస్టులు

### – కోరుట్ల సీఐ సురేష్ బాబు





**కోరుట్ల డిసెంబర్ 31 ప్రజాజ్యోతి**

మద్యం మత్తులో వాహనం నడిపితే ఉపేక్షించే లేదని కోరుట్ల సీఐ సురేష్ బాబు పేర్కొన్నారు ఈ మేరకు కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌరస్తా దగ్గర డిసెంబర్ 31 సందర్భంగా మద్యం మత్తులో వాహనాలు నడిపిన వారికి డ్రంక్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనం నడిపిన మద్యం తాగిన మత్తులో రోడ్లపై వచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని , కోరుట్ల సర్కిల్ ప్రజలకు నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకొని వాహనాలు మద్యం మత్తులో నడపరాదని చట్టాన్ని అధికమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు అనంతరం కోరుట్ల సర్కిల్ ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ తనిఖీలు కోరుట్ల ఎస్సై శ్రీకాంత్, రామచంద్రం, లు సిబ్బంది సత్తయ్య, ఎల్లయ్య,గంగాధర్,తిరుపతి, నవీన్, సంజీవ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సుజిత్ రావు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**మెట్ పల్లి, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి:**

టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు జన్మదిన సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ సివిల్ హాస్పిటల్ లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వించారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అమ్ముల పవన్, ఎన్.ఎస్.యు.ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్ , ముద్దాం ప్రశాంత్, కోరే రాజు, మజ్జీద్, సమీర్, శ్రీలాక్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకి బయలు దేరిన అయ్యప్ప భక్తులు



**జగిత్యాల , డిసెంబర్ 31, ప్రజా జ్యోతి:**

జగిత్యాల పట్టణంలోని కొందరు అయ్యప్ప భక్తులు నియమ నిష్ఠలతో మండల దీక్ష పూర్తి చేసుకొని స్థానిక అయ్యప్ప ఆలయంలో గురుస్వాములచే ఇరుముడి కట్టుకొని కేరళ రాష్టం లో కల శబరి కొండల్లో వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దర్శనంకు వెళ్లిన అయ్యప్ప భక్త బృందాలు వీరు అయ్యప్పస్వామి దర్శనము తరువాత స్వామివారి కి ఇరుముడి సమర్పించి దర్శనం తరువాత వచ్చి దీక్ష విరమణ చేస్తాము అని మా ప్రతినిదికి తెలియచేశారు.

## పుష్యమాసం ప్రారంభం

**జగిత్యాల, డిసెంబర్ 31, ప్రజ జ్యోతి**



చంద్రుడు పుష్యమి నక్షత్రంలో ఉండగా వచ్చే మాసం పుష్య మాసం. “పుష్య” అనే మాటకు పోటషణ శక్తి కలిగినది అని అర్ధం. పుష్య మాసం శీతాకాలం.ఆధ్యాత్మికంగా జపతపాదులు ,ధ్యాన పారాయణలకు శ్రేష్ఠమైన మాసమిది. పితృదేవతలను పూజించి అందరు దోషరహితులయ్యే పుణ్య మాసం పుష్యం. పుష్య పౌర్ణమి వేదాధ్యయానికి చాలా విశిష్టమైనదిగా చెప్పబడింది. శ్రావణ పౌర్ణమి మొదలు పుష్య పౌర్ణమి వరకు వేదాలు , మంత్రాలు నేర్చుకోవడానికి అనువైన సమయం గా చెప్పబడింది. విష్ణువుకు ఇష్టమైన మాసం ఆశ్వీయుజం. శివునకు కార్తీకం. అలాగే పుష్యమాసం శనీశ్వరుడికి పరమ ప్రీతికరం.ఎందుకంటే ఆయన జన్మనక్షత్రం పుష్యమి. ఈ నెలంతా శనైశ్చరుణ్ని పూజించే వారిపట్ల శని ప్రసన్నుడై శుభాలు కలిగిస్తాడని పురాణాలు తెలుపుతున్నాయి. ఏలినాటి శనితో బాధపడేవారు ఈ మాసంలో రోజూ ఉదయానే శుచిగా స్నానం చేసి శనీశ్వరుణ్ణి భక్తితో ప్రార్థిస్తారు. పౌర్ణమి నాడు శనికి తైలాభిషేకం జరిపించి నవ్వులు దానమిస్తారు. ఆయనకు ఇష్టమైన నువ్వులు , బెల్లం ఆహారంలో భాగం చేసుకుంటారు. దీనివెనుక శాస్త్రీయ కోణం చుస్తే ఈ రెండూ పదార్థాలు మనిషి ఓంట్లో వేడిని పెంచి చలి నుంచి రక్షిస్తాయి. శని ధర్మదర్శి న్యాయం , సత్యం , ధర్మాలను ఎత్తి చూపించేవాడు. సర్వ ప్రాణుల సమస్త విశ్వ ప్రేమను , పవిత్రతను ఉద్ధరిచేవాడు అతడే . మానవుడు ఈ నెలలో నువ్వులు సేవించి , నియమ నిష్ఠలు పాటించినట్లు అయితే శని అనుగ్రహం పొందవచ్చు.అంతే గాక గరుడ పురాణంలో నాభిస్థానం శని స్థానం అని చెప్పబడింది.ఎప్పుడు శరీరంలోని నాభి ప్రదేశాన్ని శని ప్రదేశంగా చెప్పారో అప్పుడే ఈ ప్రదేశానికి ఉన్న ప్రాముఖ్యమంతటికి శని ప్రభావమే కారణం అని మనం గ్రహించాలి. పుష్యమాసం తొలి అర్ధభాగంలో విష్ణుమూర్తిని పూజించడం అనాదిగా వస్తున్న ఆచారం. పుష్య శుక్ల విదియ నుంచి పంచమి వరకు శ్రీ హరిని తులసీదళాలతో పూజిస్తే సౌందర్యం లభిస్తుందని ఒక నమ్మకం.అలాగే సోమవారాల్లో శివుడిని మారేడు దళాలతోనూ ఆదివారాల్లో సూర్యుణ్ణి జిల్లేడు పూలతోనూ అర్చిస్తారు. శుక్ల పక్ష షష్ఠినాడు తమిళులు కుమారస్వామిని పూజిస్తారు. మనకు మార్గశిర శుద్ధ షష్ఠి ( సుబ్రహ్మణ్య షష్ఠి ) ఎలాగో వారికి ఈ రోజు అంత పవిత్రమైనది. ఇక శుక్ల పక్షంలో వచ్చే అష్టమి రోజు పితృదేవతలను ఆరాధిస్తారు. ఈ మాసంలో శుద్ధ ఏకాదశిని పుత్రదా ఏకాదశి అంటారు. ఈ రోజున ఏకాదశి వ్రతం ఆచరిస్తే పుత్ర సంతానం కలుగుతుందని విశ్వాసం. పుష్యమాసంలో వస్త్రదానం విశేష ఫలితాలనిస్తుందని ప్రతీతి. చలితో బాధపడేవారిని ఆదుకోవడమే ఈ నియమం వెనుక సదుద్దేశం.

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి.**

రోడ్డు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని వారి నివాసం లో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. జగిత్యాల నియోజకవర్గం లో రహదారులు,బ్రిడ్జి ల నిర్మాణం కోసం 44 కోట్లకు ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది.గోవింద్ పల్లి బ్రిడ్జి,నరసింగాపూర్ బ్రిడ్జి,హనుమాజీ పెట్ ,లచ్చక్క పెట్ ,సంఘం పల్లి బ్రిడ్జి లు మరియు ఇతర రహదారులు నిర్మాణం కోసం 44 కోట్ల నిధుల మంజూరుకు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి వచ్చే బడ్జెట్ లో ప్రతిపాధనలు ప్రవేశ పెట్టి నిధుల మంజూరుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారనీ తెలిపారు.

## యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రివర్యులు



**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి:**

మాజీ మంత్రివర్యులు "జి.రాజేశం గౌడ్" కుటుంబ సమేతంగా మంగళ వారం యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శించుకోవడం జరిగింది. "జి.రాజేశం గౌడ్" మాజీ మంత్రివర్యులుతో పాటు కూతురు, అల్లుడు "హరిత""క్రాంతి కాసారం " పండితుల ద్వారా వేద ఆశీర్వచనం పొందడం జరిగింది.

## ముక్కోటి ఏకాదశి ఉత్సవంకి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఆహ్వానం



**ధర్మపురి (డిసెంబర్ 31 )ప్రజాజ్యోతి:**

జనవరి 10,25 శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రం లో నిర్వహించబడే ముక్కోటి ఏకాదశి ఉత్సవం కు రావలసిందిగా కోరుతూ మంగళవారం రోజు ఉదయం ధర్మపురి లోని క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసన సభ్యులు–ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి దేవస్థానము ఈఓ సంకటాల శ్రీనివాస్ వేదపండితులు అర్చకులతో కలిసి ఆహ్వానం తో పాటు శేష వస్త్ర ప్రసాదం అందజేయనైనది.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్,వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ,పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ ,ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చార్యులు,సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోని అన్ని వర్గాల అభివృద్ధి

**గతంలో యావర్ రోడ్ 40 ఫీట్ల నుండి 60 బిట్లు చేశాం**

**60 నుండి 100 పిట్లు చేయాల్సి ఉంది**

**వచ్చే బడ్జెట్లో యావర్ రోడ్డుకు 100 కోట్లు కేటాయించాలి**

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాశాను**

**రాష్ట్ర ముఖ్యమంత్రి కి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి**

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, జగిత్యాల యావ రోడ్డుకు వచ్చే బడ్జెట్లో 100 కోట్లు కేటాయించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో మంగళ వారం శాసనమండలి సభ్యులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. పాత్రికేయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాల శాసన సభ నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రాంతానికి కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే నూతన సంవత్సరం మన అందరి జీవితాలలో వెలుగులు నింపాలని సభ్య సమాజం అంతా కూడా సుఖశాంతులతో వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. జగిత్యాల శాసనసభ నియోజకవర్గానికి సంబంధించి ఏ ఎన్నిక వచ్చిన ప్రధానంగా చర్చకు వచ్చేది యావర్ రోడ్ విస్తరణ ఏ రాజకీయ పార్టీ అయిన ఏ అభ్యర్థి అయిన వాస్తవంగా కూడా జగిత్యాల పట్టణం ప్రధాన దారి యావర్ రోడ్ వాస్తవంగా యావర్ రోడ్ 40 ఫీట్ తదుపరి కాలంలో నేను 40 ఫీట్ల నుండి 60 ఫీట్లకు విస్తరింపబడడం 60 ఫీట్లు మనం అమలు చేసుకోవడం కొంత మేరకు మనకు ఉపయోగానికి వచ్చింది. తదుపరి కాలంలో యావర్ రోడ్ రద్దీ పెరగడంతో ట్రాఫిక్ డైవర్షన్ కోసం బైపాస్ రోడ్ వేసుకున్నాం బైపాస్ రోడ్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందో దానితో కొంతమేరకు ట్రాఫిక్ డైవర్షన్ జరిగింది దానితో పాటు పట్టణం కూడా విస్తరింపబడింది. తదుపరి కాలంలో పెరుగుతున్నటువంటి జనాభా వాహన రద్దీ దృశ్య 60 ఫీట్ల రోడ్ 100 ఫీట్లు చేయాలని ఆలోచన ప్రజలలో కానీ ప్రజాప్రతినిధులలో కానీ రావడం 2016 2017 అప్పటి మున్సిపల్ 60 ఫీట్ల నుండి 100 ఫీట్లకు విస్తరింప చేయబడే విధంగా మున్సిపల్ ఆమోదంతో పాటు కమిషనర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ నివేదించారు. వారు కూడా పరిశీలించి గుర్తించి విస్తరింప చేయవలసిన ఆవశ్యకత ఉందని ప్రభుత్వానికి నివేదింప చేయబడడం జరిగింది ప్రభుత్వానికి నివేదిక పంపించారు. అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం దానిపై నిర్ణయం తీసుకోకపోవడం తదుపరి 2018 ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం అప్పుడు 60 ఫీట్లను 100 ఫీట్లకు విస్తరింప చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. రోడ్డు విస్తరణ అమలుకు వచ్చే సరికి కేవలం ఎక్కడ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయో అక్కడ మాత్రమే దానిని 100 ఫీట్ల వరకు విస్తరింపచేయడం జరిగింది. ప్రైవేట్ ప్రాపర్టీస్ ఎక్కడ వచ్చిన వాటికి మనం పరిహారం చెల్లించాల్సి ఉంటుంది ప్రభుత్వం ప్రైవేట్ ప్రాపర్టీస్ చెల్లించాల్సిన పరిహారం చెల్లింపచేయడానికి కావలసిన నిధులు సమకూర్చలేకపోవడంతోని ఈ ప్రైవేట్ ప్రాపర్టీస్ ఎక్కడ ఉన్నాయో అక్కడ 100 ఫీట్లు అమలు చేసుకోలేక పోయాం. కేవలం ప్రభుత్వ కార్యాలయాల ముందు 100 ఫీట్లకు విస్తరింప చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రైవేట్ ప్రాపర్టీస్ పరిహారానికి నిధులు సమకూర్చలేకపోవడం దానితో ఆ రోడ్ ఆశించిన మేరకు వినియోగంలోకి రాకపోవడం ప్రజలలో ఇప్పటికి కూడా సమస్యాత్మకంగా ఉన్నది.ప్రభుత్వం మారడం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం నాకు శాసనసభ్యుడిగా అవకాశం లభించుకున్న ఇక్కడి స్థానిక పౌరుడిగా బాధ్యతగా శాసనమండలి సభ్యుడిగా ఈ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ప్రధానంగా జగిత్యాల పట్టణానికి సంబంధించి ఈ రోడ్డు యావర్ రోడ్ సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్తే వారు నివేదిక కోరారు

స్థానిక మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ గారికి పంపారు. జిల్లా కలెక్టర్ గారు పరిశీలింపచేసి 100 ఫీట్ల రోడ్‌ను గుర్తించి నిధులు ఏ మేరకు అవసరం పడుతుందని అంచనా రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. ఈ నివేదిక ప్రభుత్వంలో ఉన్నది గౌరవ ముఖ్య మంత్రి గారికి ఇక్కడున్న పరిస్థితి లో ఈ యావర్ రోడ్డు విస్తరణ అత్యంత ఆవశ్యకత సంతరించుకున్నటువంటి అంశం పట్టణ అభివృద్ధి శాఖ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధీనంలోనే ఉంది ఈ అంశాన్ని ప్రాధాన్యతతో తీసుకొని జగిత్యాల జిల్లా కేంద్రం కావడం రద్దీ పెరిగిపోయింది దాని దృశ్య ఒక 100 కోట్లు జగిత్యాల జిల్లా కేంద్రం కావడంతోని పెరిగిన రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ యావర్ రోడ్ 100 ఫీట్లకు విస్తరణకు కావలసిన నిధులను సమకూర్చడం ప్రధాన బాధ్యతగా తీసుకొని నేను సీఎం కి ఇచ్చిన లేక కు అనుగుణంగా తీసుకొని కలెక్టర్ ప్రభుత్వానికి నివేదించారు. నూతన సంవత్సరం రేపు ఫిబ్రవరి మార్చిలో బడ్జెట్ వస్తుంది రేపు వచ్చే బడ్జెట్ లో నిధుల సమకూర్చేవిదంగా ప్రభుత్వానికి నివేదించాలి అని భావనతోని ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా ఈ అంశాన్ని వారి దృష్టికి తీసుకుపోవడం జరుగుతుంది. యావర్ రోడ్ విస్తరణకు కావలసిన నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయేటువంటి నూతన సంవత్సరంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రం మరింత ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని ఆశిస్తూ మన జగిత్యాల ప్రాంతానికి సంబంధించి యావర్ రోడ్ విస్తరణకు 100 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదిస్తున్నాను అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్ బండ శంకర్ గాజుల రాజేందర్ దుర్గయ్య మన్సూర్ ,జున్ను రాజేందర్ రాధా కిషన్ గంగాధర్ పిప్పరి అనిత ఎం ఎ భారీ ,యూత్ నాయకులు గుండా మధు ,బీరం రాజేష్,స్వామి రెడ్డి ,ముఖేష్ కన్నా తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలలో ఇప్పటి వరకు 5 కేసులు నమోదు



**ధర్మపురి (డిసెంబర్ 31 )ప్రజాజ్యోతి:**

ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ పి ఉదయ్ కుమార్,ధర్మపురి పోలీస్ స్టేషన్ సిబ్బంది తో కలిసి ధర్మపురి మండలంలోని అంబేడ్కర్ చౌక్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించినారు. 5 వ్యక్తుల మీద కేసు నమోదు చేయడం జరిగినది. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు ఎలాంటి రోడ్డు ప్రమాదాలకు గురి కావొద్దు అలాగే శాంతి భద్రతలకు భంగం కలగకుండా పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతున్నది అని ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి ఉదయ్ కుమార్ తెలిపారు.

## పదవీ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం



**ధర్మపురి (డిసెంబర్ 31 )ప్రజా జ్యోతి:**

ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేస్తున్న మ్యాకల గంగు పదవీ విరమణ సందర్భంగా మంగళవారం రోజు వారికి పాఠశాల తరుపున వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సత్కరించడం జరిగింది.ఈకార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెండ్యాల మహేందర్ అధ్యక్షత వహించగా మండల విద్యాధికారి సీతాలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కాసర్ల నరసింహ మూర్తి, గొల్లపల్లి గణేశ్, వంశీకృష్ణ, జ్యోతి, కవిత, రమేష్, రాజేష్, నర్సయ్య, సూర్యతేజ,విద్యార్థులు పాల్గొన్నారు.